ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్త విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ: 16-10.2025 సమయం: 13.10 గంటలు

ముఖ్యాంశాలు

1. మేడారం సమ్మక్క సారక్క దేవాలయం అభి వృద్ధి పనుల నిర్వహణను రోడ్లు, భవనాల శాఖకు బదలాయిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.
2. కృష్ణా, గోదావరి నదీ జలాల్లో రాష్ట్ర హక్కులను కాపాడతామని రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమా ర్ రె డ్డి అన్నారు.
3. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను చిత్తశుద్ధితో నెరవేరుస్తుందని సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు.
4. ఈరోజు నిజామాబాద్, వరంగల్ తో సహా పలు జిల్లాల్లో అక్కడక్కడా వర్షాలు కురుస్తాయని ప్రాంతీయ వాతావారణ కేంద్రం తెలియజేసింది. ఆయా జిల్లాలకు పసుపురంగు హెచ్చరిక జారీచేసింది.

**పనులు**

మేడారం జాతరలో నిర్వహిస్తున్న అభి వృద్ధి పనుల ని ర్వాహణను రోడ్లు-భవనాల శాఖకు అప్పగిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. దేవాదాయశాఖకు ఈ పనులను పర్యవేక్షించే సాంకేతికత లేనందున ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొంది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు ఆదేశాలు జారీ చేశారు. సమ్మక్క , సారలమ్మ జాతరకు అన్ని సౌకర్యాలు కల్పించాలని ప్రభుత్వం నిర్ణయించింది. దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో వచ్చే భక్తుల కోసం మౌలిక సదుపాయాలతో పాటు గద్దెలు , ప్రాకారాన్ని పున ర్మించాలని నిర్ణయించింది. గద్దెలు , ప్రాకారం గోడ నిర్మాణాలను 101 కోట్ల రూపాయలతో చేపట్టేందుకు గత నెల 24న ఉత్తర్వులు జారీ చేసింది. డెస్క్

**ఉత్తమ్**

కృష్ణా, గోదావరి నదీ జలాల్లో రాష్ట్ర హక్కులను కాపాడతామని రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్రెడ్డి అన్నారు. కోదాడలో నిన్న రాత్రి ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. బనకచర్ల ప్రాజెక్ట్ గురించి తెలుసుకున్న వెంటనే రాష్ట్ర ప్రభుత్వం తరపున కేంద్ర

జలవనరుల శాఖకు, కేంద్ర ప్రభుత్వానికి తమ వ్యతిరేకతను తెలియజేశామని అన్నారు.

పీటీసీ, నల్గొండ

**హామీలు**

రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో చిత్తశుద్ధి తో పని చేస్తోందని సంక్షేమశాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. జగిత్యాల జిల్లా ధర్మపురి క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ మంత్రి ... గత ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమైందని ఆరోపించారు.

**సౌండ్ బైట్ - అడ్లూరి**

పీటీసీ, జగిత్యాల

**కిషన్**

గడిచిన పదేళ్లలో బీఆర్ఎస్ , ఆరు నెలలుగా కాంగ్రెస్ ప్రభుత్వం జూబ్లీహిల్స్ అభివృద్ధిని పూర్తిగా విస్మరించాయని కేంద్ర బొగ్గు , గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి ఆరోపించారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల

ప్రచారంలో పాల్గొన్న మంత్రి అధికార కాంగ్రెస్ , మాజీ పాలకపక్షం బీఆర్ఎస్‌పై విమర్శలు చేశారు.

**సౌండ్ బైట్ - కిషన్ రెడ్డి**

పీటీసీ, హైదరాబాద్

**లింక్లు**

కేంద్ర ప్రభుత్వ పథకాల పేరుతో సైబర్ నేరగాళ్లు మోసాలకు పాల్పడుతున్నారని.. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర పోలీసు శాఖ ప్రకటన జారీ చేసింది. వాట్సప్ గ్రూపుల్లో ఫేక్‌లింక్స్ పంపుతున్నారని.. కేంద్ర ప్రభుత్వ పథకాలంటూ ప్రచారం చేస్తున్నారని పేర్కొంది. తొందరపడి ఎవరూ లింక్‌లు క్లిక్ చేయొద్దని సూచించింది. కేవలం అధికారిక వెబ్‌సైట్లు మాత్రమే వాడాలని పోలీసులు తెలిపారు.

డెస్క్

**రాజన్న**

వేములవాడలో భక్తులకు ఎల్ ఈడీ స్క్రీన్ లపై శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి దర్శనాలకు ఏర్పాట్లు చేయనున్నట్లు, రాష్ట్ర దేవాదాయశాఖ ముఖ్య కార్యదర్శి శైలజా రామయ్యర్ పేర్కొన్నారు. ఆలయం విస్తరణ , అభివృద్ధి పనులపై నిన్న సాయంత్రం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... స్వామివారి రథాన్ని రాజరాజేశ్వర స్వామి

ఆలయం ఆవరణలో నిలిపి స్వామివారి దర్శనం , ఆశీస్సులు అందించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు.

**సౌండ్ బైట్ - శైలజా రామయ్యర్**

పీటీసీ, సిరిసిల్ల

**సిరిసిల్ల పోషణ**

గర్భిణీలు, బాలింతలు, పోషకాహారం తీసుకోవాలని , అప్పుడే ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణం అవుతుందని , రాజన్న సిరిసిల్ల జిల్లా, సిరిసిల్ల ఐసిడిఎస్ ప్రాజెక్టు సిడిపివో ఉమారాణి చెప్పారు. ఆకాశవాణితో ఆమె మాట్లాడుతూ...

**సౌండ్ బైట్ - ఉమారాణి**

పీటీసీ సిరిసిల్ల

**జీఎస్టీ బైట్**

ఆరోగ్య, జీవిత బీమా పాలసీలపై ఇప్పటివరకు ఉన్న 18 శాతం జీఎస్టీ ని మినహాయించడంతో ఎంతో మందికి లాభం చేకూరుతుందని జీవిత భీమా పాలసీదారుడు యాంసాని శ్రీనివాస్ గుప్తా అన్నారు. పెద్దపల్లి జిల్లా ఆకాశవాణి ప్రతినిధితో మాట్లాడుతూ.. తగ్గిన 18 శాతం జీఎస్టీ డబ్బులు

మిగతా ఖర్చులకు ఉపయోగపడుతున్నాయని, ఇంతకంటే మధ్యతరగతి కుటుంబీకులు కోరుకునేది ఏముందని ఆనందం వ్యక్తం చేశారు.

**సౌండ్ బైట్ - యాంసాని శ్రీనివాస్ గుప్తా**

పీటీసీ, పెద్దపల్లి

**పోటీలు**

జాతీయ స్థాయి 5వ అథ్లెటిక్స్ చాంపియన్స్ షిప్ పోటీలు నేటి నుండి మూడు రోజులపాటు హన్మకొండలోని జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో జరుగుతున్నాయి. మూడు రోజుల పాటు జరిగే అండర్ 23 విభాగంలో వివిధ రాష్ట్రాల నుంచి 936 అథ్లెట్లు పోటీ పడుతున్నారు. అథ్లెటిక్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ప్రతినిధులు, సాంకేతిక నిపుణులు ఈ ఈవెంట్లను పర్యవేక్షిస్తున్నారు.

పీటీసీ, హన్మకొండ

**గంజాయి**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 'చైతన్యం' పేరుతో వచ్చేనెల 15వ తేదీ వరకు జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో మత్తు పదార్థాల నిర్మూలన కోసం అవగాహనా కార్యక్రమాలు చేపడుతున్నట్లు పోలీసు సూపరింటెండెంట్ రోహిత్ రాజ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా.. జిల్లాలోని గంజాయి

హాట్ స్పాట్స్ లో  నిత్యం తనిఖీలు చేపడతామని , ఎవరైనా పట్టుబడితే కౌన్సిలింగ్ ఇస్తామని ఎస్పీ వివరించారు.

పీటీసీ, భద్రాద్రి

**కోర్టు**

పిల్లల సంరక్షణ రక్షణ చట్టం-2015 కింద బాల నేరస్తుల్లో సత్ప్రవర్తన తెచ్చి సమాజంలో ఉన్నతంగా ఎదగడానికి అవసరమైన సహాయం కోసం జువైనల్ బోర్డును జగిత్యాల జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసినట్లు జిల్లా ప్రధాన న్యాయమూర్తి సి. రత్న పద్మావతి అన్నారు. ఈ బోర్డ్ కు చైర్ పర్సన్ గా జిల్లా మొదటి అదనపు జ్యుడిష్యల్ మెజిస్ట్రేట్ శ్రీనిజ కోహిర్కర్ వ్యవహరించనుండగా ఒక సోషల్ వర్కర్  ,  ఒక అసిస్టెంట్ ప్రొఫెసర్ సభ్యులుగా ఉంటారు. జిల్లాలో కోర్టు ఏర్పాటుతో 166 కేసులు కరీంనగర్ నుండి జగిత్యాలకు బదిలీ అయ్యాయి.

పీటీసీ, జగిత్యాల

**ఆహార దినోత్సవం**

ఈరోజు ప్రపంచ ఆహార దినోత్సవం. ఐక్యరాజ్యసమితికి చెందిన ఫుడ్ అండ్ అగ్రికల్చర్ ఆర్గనైజేషన్ (ఎఫ్ఏఓ) ఏర్పాటునకు గుర్తుగా ఏటా అక్టోబరు 16న 'ప్రపంచ ఆహార దినోత్సవం'గా (World Food Day) నిర్వహిస్తారు. ఆహారం అనేది మనిషి కనీస అవసరం. మానవ ఆరోగ్యానికి  , మెరుగైన

భవిష్యత్తుకు పౌష్టికాహారం కావాలి. ఆకలి గురించి ప్రపంచ వ్యాప్తంగా చర్చించడం, దాని నిర్మూలన - స్థిరమైన ఆహార వ్యవస్థలను నిర్మించే చర్యలను ప్రోత్సహించడం ఈ దినోత్సవం ముఖ్య ఉద్దేశం.

డెస్క్

**వాతావరణం**

ఈరోజు నిజామాబాద్ , ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట్, వరంగల్, హన్మకొండ, కామారెడ్డి జిల్లాల్లో అక్కడక్కడా వర్షాలు కురుస్తాయని ప్రాంతీయ వాతావారణ కేంద్రం తెలియజేసింది. ఆయా జిల్లాలకు పసుపురంగు హెచ్చరిక జారీచేసింది.

పీఎన్

BSNL

ఆసిఫాబాద్ జిల్లాలోని మారుమూల గ్రామాలలో సెల్ సిగ్నల్ సేవలను విస్తరించాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. భారత్ సంచార నిగం లిమిటెడ్ , జియో, ఎయిర్ టెల్ సంస్థల ప్రతినిధులతో సెల్ టవర్ల ఏర్పాటు, సిగ్నల్స్ విస్తరణపై సమావేశం నిర్వహించారు.

పీటీసీ, ఆసిఫాబాద్

**పత్తి**

రైతులు పత్తిని సీసీఐ కొనుగోలు కేంద్రాల్లో విక్రయించి మద్దతు ధర పొందాలని, రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ హరిత కోరారు. పత్తి మద్దతు ధర పోస్టర్ ను కలెక్టర్ జిల్లా అధికారులతో కలిసి ఆవిష్కరించారు.

పీటీసీ, సిరిసిల్ల

**పులులు**

తడోబా, తిప్పేశ్వర్ అభయారణ్యాల నుండి ఆసిఫాబాద్ జిల్లాలోకి పులుల సంచారం పెరిగిందని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని , జిల్లా అటవీశాఖ అధికారి నీరజ్ కుమార్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

పీటీసీ ఆసిఫాబాద్